# ముకుళిత హస్తాలు

ఉదయాన్నేనాకు ఫలహారం తీసుకువచ్చిన యువకుని నేను తదేకదృష్టితో గమనించాను. తెలివైన విద్యార్థిలా కానవస్తున్నాడేకాని ఇలాగ టేబిలువద్ద పడిగాపులుపడి కాలం గడపమని విధి శపించినట్లుంది. దైవ సంకల్పం తెలియ ఎవరితరం?

"న్యూస్ పేపర్ అబ్బాయి ఎంత సేపటికి వస్తాడు? నాకు ఇప్పుడే కావాలి, . . ." అని అడిగాను.

"మీకోసం నేను తెచ్చిపెడ్తానండి."

"నువ్వు పేపర్ ఏజంటువా?"

"కాదు. కాని గత నెళ్ళాళ్ళుబట్టి నిత్యం పేపరు కొంటున్నాను. నేనిక్కడ అతుక్కుపోయాను, ఐనా ప్రపంచంలో ఏం జరుగుతుందో తెలుసుకోవాలని నాకనిపించింది. మీకు పేపరు తెచ్చిపెడ్తానుండండి," అని అంటూ మాయమైపోయాడు. త్వరలో పేపరుతోబాటు ప్రత్యక్షమయ్యాడు.

"నువ్వెంతవరకు చదివావ్?"

"నేను ఎనిమిదో క్లాసు చదువుతుండగానే మా నాన్నగారు పోయారు. అందువలన స్కూలు మానేయవలసివచ్చింది."

"నీ కర్తవ్యం నువ్వు నిర్వహిస్తుండు. ఎప్పుడూ దైవం మీద విశ్వాసాన్ని విడనాడకు. అంతా మన మంచికే జరుగుతుంది."



ఇతరుల్ని ఉత్తేజపరిచేందుకు నేను సదా వాడే పడిగట్టు పదాలు అవి.

యువకుడు నన్ను చూసి ఒక చిరునవ్వు నవ్వాడు.

"ఏం, ముందు ముందుకు మంచి రోజులు వస్తాయని నమ్మకం లేదా నీకు? విశ్వాసాన్ని అభివృద్ధిపరచుకో. ఆ భగవంతుడే మార్గం చూపిస్తాడు నీకు."

"నా భవిష్యత్తు మీద నాకు నమ్మకం ఉంది. కాని భగవంతునిమీద నమ్మకం పెట్టలేకపోతున్నాను."

"ఆయనమీద పరిపూర్తి విశ్వాసం ఉన్నవారికే ఆయన దేవుడు. లేనివారికి ఆయన ఒక రాతి విగ్రహమే. ఆ భగవంతుడు నీకు విశ్వాసం, ధైర్యం ఇవ్వాలని నేను కోరుకుంటున్నాను," అని అంటూ వార్తాపత్రిక పేజీలు తిరగవేయడం ఆరంభించాను.

"పేపరు ఆశ్వాదించండి," అని అంటూ యువకుడు వెళ్ళిపోయాడు.

ఎనిమిదన్నర ప్రాంతంలో నా వ్యాపార వ్యవహారాలు చూసుకోడానికి బయలుదేరాను. అప్పుడే ఆ అబ్బాయిని పిలిచి, "నీ పేరేంటి?" అని అడిగాను.

చిరునవ్వు చిందిస్తూ, "సుబ్రమణ్యం," అని జవాబిచ్చాడు.

"ఈ దగ్గర్లో ఏవైనా మందిరాలు ఉన్నాయేమో నీకు తెలుసా? నేను బైటకి వెళ్తున్నప్పుడు దర్శించుకుంటాను."

"హోటల్ నుంచి బైటకి వెళ్ళగానే మెయిన్ రోడులో ఎటూ తిరక్కుండా తిన్నగా, వెళ్ళండి. కొంత దూరంలో ఒక అరటితోట

కనిపిస్తుంది. ఆ తోట మధ్య ఒక మందిరం ఉందనుకుంటాను. అది తప్పితే చుట్టుపక్కల మరో మందిరం ఏదీ లేదనుకుంటాను."

"ఎవరినైనా అడిగితేగాని ఎలా తెలుస్తుంది?" అంటూ టాక్సీలో ఎక్కి కూర్చున్నాను. ఇప్పటి నా ఈ పరపతి ఐశ్వర్యం మధ్యలోకూడా, అవకాశం ఉంటే మందిర దర్శనం చెయ్యకతప్పను అనే సంగతి సుబ్రమణ్యం తెలుసుకోవాలని నాలో నేను అనుకున్నాను.

నిత్యం ఒక పుస్తకంలో 'శ్రీరామజయం' అనే అక్షరాలు రాసుకున్నాక కాని ఆ రోజు ఏ కార్యక్రమంకూడా ప్రారంభించని తరహా మనిషి నేను. వ్యాపారరీత్యా నిత్యం వందలు, వేల రూపాయలు నా చేతిమీద నడుస్తాయి. ఇప్పుడు అకస్మాత్తుగా ఒక చిక్కులో పడ్డాను. ఇప్పుడు చేతిలోని ఒక వ్యవహారం సంధర్భంగా, స్వయంగా చూసుకోవలసిన పనిమీద, వెంటనే ఇంటికి వెళ్ళవలసిన అవసరం నాకు ఏర్పడింది.

నేను ఇంటినుంచి బయలుతేరుతున్నప్పుడు కొన్నికరెన్సీ నోట్లు కట్టలు నింపిన ఒక పాకెట్టుని నా సూట్ కేసులో పెట్టిన గుర్తుంది. ఇప్పుడది కానరావటంలేదు. ప్రయాణం మధ్యలో దాన్ని పోగొట్టుకున్నానా? ఈ హోటల్లో ఎవరికీ దాన్ని తాకే అవకాశం లేదని ఖచ్చితంగా చెప్పగలను. ఇప్పుడు ఇంటికి వెళ్ళడానికికూడా నా దగ్గర డబ్బులు లేవు. ఈ సమయంలో నాకెవరు సాయం చేస్తారు? ఈ దగ్గర్లో నాకెవరూ చుట్టాలూ, బంధువులూ లేరు. ఆ కారణం వల్లనేకదా నేను హోటల్లో బస చెయ్యవలసివచ్చింది?



"త్రాగడానికి చల్లని నీళ్ళు తెమ్మంటారా అయ్యా?" అంటూ గదిలోకి ప్రవేశించాడు సుబ్రమణ్యం. "మీరు చాలా అలసిపోయి ఉన్నట్లు కనిపిస్తున్నారు. ముఖం పీక్కుపోయినట్లుంది."

"త్రాగడానికి చల్లని నీళ్ళు తీసుకురా. నేనిప్పుడు ఒక చిక్కులో పడ్డాను," అన్నాను, నా పరిస్తితిని చెప్పడానికి ముందుగా ఒక చిరునవ్వుతో.

"అయ్యా, మీకొచ్చిన చిక్కేమిటో నేను తెలుసుకోవచ్చా?"

"ముందు కొంచెం మంచి నీళ్ళు తీసుకురా, ఆ తరువాత సంగతేమిటో చెప్తాను," అని అతన్ని బయటకి పంపించేసాను.

ఉన్నపాళంగా నాకు కనీసం డబ్బై రూపాయలు కావాలి. అంత డబ్బు సుబ్రమణ్యాన్ని అప్పుగా అడగవచ్చా? ఆయన ఇవ్వగలడా? హోటళ్ళలో సాధారణంగా అనుమానస్పదంగా వ్యవహారాలు నడిపించేబాపతు వ్యాపారినే నేనుకూడా అని అతను అనుమానిస్తే? గొప్ప వ్యాపారస్తుల్లా నటించి అమాయిక జనాల్ని మోసగించే సంఘటనలు మనం ఎన్నో వింటున్నాం . . .

సిగ్గుతో నా హృదయం కుంచించిపోయింది. కాని నా ఆలోచన నా మీద పైచెయ్యి అయింది. నా కన్న తక్కువ స్తాయివాడి దగ్గర్నుంచి నేను సహాయం పొందకపోవడానికి నాకు తగిన కారణం కనిపించలేదు.

సుబ్రమణ్యం మంచినీళ్ళు తీసుకొని వచ్చాడు.

"నీ దగ్గర కొంత సహాయం అడగడానికి బిడియ పడితే నాకు జరిగే మేలు ఏమీ ఉండదు. నాకు వెంటనే కనీసం డబ్బై రూపాయలు

కావాలి. నా ఉంగరం అమ్మి వెంటనే కొంత సొమ్ము చేసుకోవచ్చును, కాని నాకలా చెయ్యడం ఇష్టం లేదు. నువ్వు నాకు డబ్బై రూపాయలు అప్పుగా ఇవ్వగలవా? నేను మా ఇంటికి చేరుకున్నవెంటనే ఆ సొమ్ము పంపించేస్తాను. నీకు డబ్బు అందిన తరువాతనే నాకు నా ఉంగరం పంపించేయవచ్చు. ఇది కేవలం పరస్పర నమ్మకంతో కూడిన వ్యవహారం." నా ఉద్దేశం ఏమిటో తెలియజేసాను.

అరమరిక లేకుండా సమాధానం ఇచ్చాడు అబ్బాయి: "నమ్మకంతో కూడిన వ్యవహారం అంటున్నారు. దానికి మధ్యలో మళ్ళీ ఉంగరం మాటెందుకు?"

"కాని తాత్కాలికంగా నా ఉంగరం నీ దగ్గర అట్టిపెట్టుకోవచ్చు," అని అంటూ నా చేతిలోని ఉంగరం తీయబోయాను.

"దయచేసి అలాంటిదేమిటి చెయ్యవద్దు. ప్రస్తుతం నా దగ్గర అరవై రూపాయలున్నాయి. కావాలంటే మీరు ఇంటికి తిరిగి వెళ్ళాక ఆ డబ్బు పంపించవచ్చు."

ఆ అబ్బాయి సత్వరచర్య చూసి నాకు చాలా ఆనందం కలిగింది. అతనికి భగవంతునిమీద నమ్మకం లేకపోయినా మానవులమీద ఆ నమ్మకం ఉంది. అతనిచ్చిన అరవై రూపాయలు కృతజ్ఞతతో అందుకున్నాను. "సమయానికి నువ్వు చేసిన మేలుకు చాలా సంతోషం," అంటూ, "మరోవారంలో నీ డబ్బు అందుకుంటావ్," అని మరోసారి అభయం ఇచ్చాను.



నేను గది ఖాళీ చేద్దామని రిసెప్షన్ కౌంటర్ దగ్గరికి వెళ్ళేసరికి అక్కడ ఒక ఆశ్చర్యకర విషయం ఎదురైంది.

కాఖీ బట్టలు వేసుకొని ఉన్న ఒక ఆసామికి చేత్తో నన్ను చూపిస్తూ హోటల్ మేనేజరు ఏమిటో అంటున్నారు: "నీతో ఇంతవరకూ ప్రస్తావిస్తున్న ఆయన ఈయనే!"

మా అబ్బాయి టెలిగ్రాం మనియార్డర్ ద్వారా డబ్బు పంపించేసాడు, "పొరపాటున డబ్బు ఇంటిదగ్గర విడిచిపెట్టేసారు. ఈ రోజే T.M.O. చేస్తున్నాను. అందుకున్నట్లు తెలియపరచండి," అనే సందేశంతోపాటు.

అదే దైవకృపకి కారణం అంటాను.

"సుబ్రమణ్యం, నీ హస్తరాసి చాలా మంచిదోయ్," అని అతనితో అన్నాను ఆనందంగా. "నువ్వు నీ చేత్తో అరవై రూపాయలు ఇచ్చావ్, చూడు, ఇప్పుడు నా చేతిలో రెండువేల రూపాయలు!"

"మీరు ఆనందంగా ఉండడం చూసి నాకు చాలా సంతోషంగా ఉందండి."

"నేను మీ హోటల్లో మరో రెండురోజులు ఉండాలని నిశ్చయించుకున్నాను. నేను రూమ్ ఖాళీ చేసి వెళ్ళినప్పుడు నీ అరవై రూపాయలు నీకు తిరిగి ఇచ్చేస్తాను. నీ డబ్బు నా చేతిలో ఉన్నంతవరకూ నా లావాదేవీలు అన్నీ లాభకరంగా జరిగిపోతాయనే నమ్మకం నాకు కల్గుతోంది."

"మీరలా అనుకోవడం నా అదృష్టం. మీరు కోరుకున్నంతకాలం ఆ డబ్బు మీ దగ్గరే అట్టిపెట్టుకోండి," అని అంటూ ఒక చిరునవ్వుతో

సుబ్రమణ్యం సమాధానం ఇచ్చాడు. "మీరు రెండువేల రూపాయలందుకున్న తరువాతకూడా నా అరవై రూపాయలకి మీరిచ్చే విలువ చూస్తూంటే నాకు చాలా ఆనందంగా ఉందండి." వెంటనే వ్యవహార సరళిలో "రాత్రికి మీకు చప్పాతి, ముద్దకూర ఏర్పాటు చెయ్యనా? కొబ్బరి చట్నికూడా ఉంటుంది," అని అన్నాడు.

"ఓ, అలాగే చెయ్యి," అని అంటూ అతన్ని మళ్ళీ ఒకసారి మెచ్చుకున్నాను. "ఈ ఉదయం చెప్పిన సంగతి నువ్వు గుర్తుంచుకున్నందుకు నాకు చాలా సంతోషంగా ఉంది. ఇక్కడకి వచ్చే రకరకాల వ్యక్తులు రకరకాల అభిరుచులు కోరుకుంటుంటారు. అలాంటప్పుడు ప్రత్యేకంగా ఒక వ్యక్తి కోరుకున్నదేమిటో గుర్తు పెట్టుకోవడం చాలా కష్టం. నేను గత ఎనిమిదేళ్ళి ఉత్తరదేశంలో ఉంటున్నానేమో, రాత్రుళ్ళు చపాతీ తినడం అలవాటైపోయింది." సుబ్రమణ్యం పిచ్చాపాటిలో పాల్గొనాలనే ఉద్దేశ్యంతో మాటల్లోకి దింపాను, కాని అతను వెంటనే నన్నువిడిచి వెళ్ళిపోయాడు. బహూశా నావంటివాడితో అంత చనువు ఆయనికి నచ్చకపోయుండవచ్చు.

అతన్ని మళ్ళీ పిలిచాను. "ఈ ఉదయం నేను గుడికి వెళ్ళలేదు. ఊ తోటలోకి వెళ్ళి గుడి ఎక్కడుందో వెతుక్కునంత సమయం లేకపోయింది. ఇప్పుడు సావకాశంగా వెళ్ళి రావాలని ఉంది. రాత్రి భోజనంగురించి నా మనస్సు మార్చుకున్నాను. నేనేమీ తీసుకోనని నిశ్చయించుకున్నాను." శ్రద్దగా విని, తల ఆడించి సుబ్రమణ్యం వెళ్ళిపోయాడు.



హోటలు వదలి ఇంకా నేను ఎంతో దూరం వెళ్ళకముందే సుబ్రమణ్యం నా వెనుక పరుగెత్తుకొని వచ్చాడు. "ఇప్పుడు అక్కడ చీకటిగా ఉంటుంది, ఇది మీకు ఉపయోగపడ్తుంది," అంటూ ఒక టార్చ్ లైటు నాకు అందించాడు. "రేపు ఉదయం మరొక అబ్బాయి మీకు పరిచర్య చేస్తాడు. ఈ లైటు మీరు రేపు సాయంత్రం నాకు తిరిగి ఇవ్వవచ్చు," అన్నాడు.

"అదేంటి, ఈ రోజంతా నువ్వు డ్యూటీలో ఉన్నావ్?"

"నిజమే. ఈ రోజు పగటి డ్యూటీకి రావలసిన రాజుకి ఒంట్లో బాగా లేదు. కాని రాజుకు బదులుగా రేపు సాయంత్రం నేను డ్యూటీ చేస్తాను."

"ఐతే, నాతోపాటు రాకూడదా? నువ్వెప్పుడూ మందిరంకి వెళ్ళవా?"

"మందిరంకి వెళ్ళకూడదనే గట్టి సిద్ధాంతం ఏమీ లేదు నాకు. కాని ఇప్పుడు రాజుకి జావ చేసి ఇవ్వాలి," అని అంటూ సుబ్రమణ్యం వెళ్ళిపోయాడు.

నేను మళ్ళీ నడవడం ప్రారంభించాను. దారిలో సుబ్రమణ్యం గురించి ఆలోచించకుండా ఉండలేకపోయాను. ఇతనొక యువకుడు. మంచివాడే. ఒళ్ళు వంచి పని చేస్తాడు. ఇతరుల అవసరాలేమిటో కనిపెట్టి ఉండేవాడు. నేను మందిరానికి ఎలా వెళ్ళాలో తగు సూచనలిచ్చిన ఆ యువకుని పద్ధతిని నేను ఆత్మీయతో గుర్తు

చేసుకున్నాను. అతను హోటల్లో ఒక వెయిటరే; అది నిజంగా క్రమశిక్షణ, బాధ్యతలతో కూడుకున్న ఉద్యోగమే.

అతను ఎంతో దూరదృష్టితో ఇచ్చిన ఆ టార్చ్ లైటు ఎంత ఉపయోగపడింది! వెన్నెల వెలుగు, వీధి దీపాలు కొంతవరకు పొదల మధ్య సాహసంగా వెళ్ళే నా ప్రయత్నానికి తోడ్పడ్డాయి. కాని ఒకసారి మందిరంలో అడుగు పెట్టగానే నన్ను అంతటా చీకటి కప్పుకుంది. లోకప్పునుంచి వ్రేలాడే రెండెత్తుల ఇత్తడి దీపం వెలుగే కానవచ్చింది. నూనెలో తడిసిన చిన్న వొత్తులనుండివచ్చే వెలుగు మాత్రమే మిణుకుమిణుకుమంటోంది. ఆ వెలుగుచుట్టూ పూర్తిగా ఆవరించుకున్న చీకటిలో ఏమీ కనిపించలేదు; ఎలాగో చేతిలోని టార్చ్ లైటు అందించిన సాయంతో దర్శనం చేసుకున్నాను.

ఆ మరునాడు సాయంత్రం టార్చ్ లైటు తిరిగి ఇచ్చేస్తున్నప్పుడు ఇదే విషయం సుబ్రమణ్యం దగ్గర ప్రస్తావించాను. "ఒకసారి పగటిపూట వెళ్ళి దర్శనం చేసుకోండి," అన్నాడు అతను.

మంచి సలహా ఎవరిచ్చినా స్వీకరించవలసినదేకదా? అందువలన మూడవ రోజున ఉదయం స్నానం ముగించుకొని మందిరంకి నేను మరలా వెళ్ళాను. మందిరం చాలా చిన్నదే; ఐనా శుచిశుభ్రంగా ఉంది. నా ఎదుట ఆంజనేయస్వాములు చాలా ఎత్తుగానూ, అందంగానూ నిలుచిని ఉన్నారు. ఒక చేతిలో సంజీవనీ పర్వతం. ఒత్తుగా, పొడవుగా కనిపించే తోక చుట్టలు చుట్టలుగా బోర్లపడి ఉంది. విశ్వాసంతో తన్ను కొలిచే భక్తుడు ఈ ప్రపంచంలో ఏదైనా సాధించవచ్చు అని అభయమిచ్చే రీతిలో కానవస్తుంది ఆ విగ్రహం.



అర్చకుడుగా ఒక యువకుడు ఉన్నాడు. అతనే నిత్యకృత్యాలు కొనసాగిస్తున్నాడు. ఆయన కొనసాగిస్తున్న పూజా విధానం చూస్తుంటే సంప్రదాయ విధానాన్ని ఆచరించి నిత్యపూజలు చేస్తున్నట్లు కనిపించాడు. ఆయన హృదయాంతరంలో నిజమైన విశ్వాసం ఏమాత్రం ఉందో అని నేను ఆశ్చర్యపడ్డాను.

సుబ్రమణ్యంని ఒకసారి గుర్తు చేసుకున్నాను. అతనొక మార్గదర్శకుడు కాగల స్థిరమనస్తత్వ స్వభావం కాగలగే యువకుడు; కపటం లేని నమ్రత అతనిలో ఉంది; కాయకష్టంమీద గౌరవభావం గల వ్యక్తి. ఏ చురుకైన మనిషికైనా భగవత్ విశ్వాసం విడదీయరాని అనుభవం. జీవన గమనానికి అదొక అర్థం, పతమార్థం చూపుతుంది. ఐతే మరి ఈ సుబ్రమణ్యం ఎందుకు ఈ అవసరాన్ని అర్థం చేసుకోలేకపోతున్నాడు?

ఆ సాయంత్రం అతన్ని కలుసుకున్నాను. "నీ స్నేహితుడు ఎలా ఉన్నాడు?" అని ప్రశ్నించాను.

"జ్వరం ఇంకా తగ్గలేదు," అని సమాధానం ఇచ్చాడు. "ఇంకా రెండుమూడు రోజుల్లో తగ్గిపోవచ్చు."

"అతని నుదుటమీద నమ్మకంతో ఈ కుంకం పెట్టు," అన్నాను చిరునవ్వుతో. సుబ్రమణ్యం కూడా ఒక పొడినవ్వు నవ్వాడు.

"నీకు దైవంమీద నమ్మకం లేకపోవచ్చుగాక. కాని నేను పూర్తి నమ్మకంతో ఇది నీకు ఇస్తున్నాను. నాకు దైవమంటే నమ్మకం ఉంది. నిన్నొకటి అడుగుతాను. నీ చుట్టూ ఉన్న ప్రకృతిని ఒక్కమారు గమనించు. ఎన్నెన్ని అద్భుతాలు! ప్రకృతిలో ప్రతీ వస్తువు దేనికదే

ఒక ప్రత్యేకత, అందం సంతరించుకుంటుంది. ప్రతీ వృక్షం దేనికదే ఒక ప్రత్యేకమైన ఆకును, పండును, పువ్వును కలిగి ఉంటుంది. అలాగే పచ్చిక చూడు. కలుపు మొక్కలూ, క్రిమి కీటకాలూ, మనకి నిత్యం ఎదురయ్యే విషపూరిత మొక్కలూ, లెక్కకు మించిన క్రిమి కీటకాలూ కూడా ఏదో ఒక ప్రత్యేకమైన ఉపయోగార్ధమే సృష్టించబడ్డాయి. కోటానుకోటి జీవరాసులన్నీకూడా సృష్టి, స్తిత లయం అనే జీవిత చక్రానికి లోబడే ఉంటాయి. ఏ ఇద్దరు వ్యక్తులుకూడా ఒకేలాగుండరు. ఇదంతా ఎలా సంభవించిందంటావు? దేముడున్నాడనే సిద్ధాంతాన్ని బలపర్చడానికి కాదు నేను చెప్తున్నది, కాని మన అవగాహనికి, ఆలోచనా సామర్థ్యానికి అతీతంగా మహోన్నతమైన తెలివితేటలతో ఒక దివ్యశక్తి మాత్రం ఉన్నదన్న విషయం మనం గమనించకతప్పదు. అదిగో, అటువంటి శక్తికే మనం ఒక రూపం కల్పించుకొని దాన్నే దైవం అంటున్నాం. అటువంటి దైవంపట్ల మన నమ్మకాన్ని భక్తి అంటున్నాం. అటవంటి భక్తివల్ల మనకెటువంటి నష్టమూ లేదు. ఇంకా చెప్పాలంటే మనం కొంత లాభంకూడా పొందుతాం. మొన్న ఒకరోజు నీకు నీ భవష్యత్తులో నమ్మకం ఉందని నాకు చెప్పావ్. దేవుడిమీద నమ్మకం లేకుండా నీ జీవితాన్ని కొనసాగింపగలవా? ప్రయత్నించి చూడు. త్వరలోనే నీ మనస్సు కల్లోలంలో పడుతుంది. నేను చెప్పేది అర్థమైందా?"

నేను ఒక ప్రశ్నతో ముగించాను. దైవసిద్ధాంతాన్నిగురించి ఇదే నా మొదటి ప్రస్తావన. నా వాదం నమ్మకం కలిగించే విధంగా ఉందని నా భావన.



నేలచూపులు చూస్తూ సుబ్రమణ్యం నాతో అన్నాడు: "ఏం చెప్పను సార్? కారణం ఏమిటో తెలియదుకాని నాకెప్పుడూ భగవంతున్ని పూజించాలనే ధ్యాస కలగలేదు. అదేమిటో నాకు అర్థం కావటం లేదు."

"మన సైన్స్ ఏం చెప్తుందో నీకు తెలుసా?" అని ప్రశ్నిస్తూ ఇంకా ఇలా కొనసాగించాను. "ఈ సృష్టిలో ప్రతీ వస్తువుకూడా ఏదో ఒక అనిర్వచనీయమైన కార్యకలాప ఫలితమే అని మనం తెలుసుకోగల్గుతాం. ఆ విధానమేదో మన ప్రయోగశాలల్లోకూడా నిర్ణయించుకోగల్గుతాం. అదే నిజమైతే నా ప్రతిస్పందన ఏమిటి? ఈ ప్రపంచమంతా ఒక పెద్ద ప్రయోగశాలే! దేవుడు అందులో ఒక ప్రత్యేక సైంటిస్టు, అనగా శాస్త్రవేత్త అని నేనంటాను. మానవజన్మయొక్క ప్రతిష్ట, గౌరవం అంతా కూడా ఆ మేధాశక్తికే ఋణపడి ఉంది. నిత్యం మనం వైజ్ఞానిక పరిశోధనలు, కొత్త కొత్త సూత్రాలగురించి చదువుకుంటుంటాం. అటువంటివి చదునుకున్నకొద్దీ నాలో ఏదో తెలియని అధ్వితీయమైన సంభ్రమాశ్చర్యాలు కలిగి, దైవంమీద నమ్మకం మరికొంత దృఢపడ్తూ ఉంటుంది. నేనేం చెయ్యను? ఈ కారణంతోనే నేను నీవంటివారికి ఇటువంటి సూచనలతో ముక్తాయింపు ఇస్తూవుంటాను."

"మీరు నాకన్న పెద్దవారు సార్; నాకు సలహా ఇవ్వాలనిపించడం సహజమే," అని సుబ్రమణ్యన్ బదులిచ్చాడు. "నా మట్టుకు నాకు నాలో భక్తిభావం లేదనుకోను, కాని నా మనస్సులో ఉన్నదేమిటో తెలియజెప్పలేను."

ఆ రాత్రికి నా వ్యాపార లావాదేవులన్నీ ముగించుకొని నా తిరుగు ప్రయాణానికి ఏర్పాట్లు చేసుకున్నాను. సుబ్రమణ్యంని పిలిచి మాట్లాడినందుకు నాలో నాకు గొప్ప తృప్తి, సంతోషం కలిగాయి.

"ఏదీ, నీ చెయ్యి చూపించు, నాకు అదృష్టం చూపించిన ఆ బంగారు చేతిని నాకు ఒకసారి చూపించు. జ్ఞాపక చిహ్నంగా నేను నీకొక ఉంగరం ఇస్తున్నాను. నువ్వు దాన్ని స్వీకరించాలి," అని అన్నాను.

నాకు గత కొన్ని రోజులుగా సేవలందించిన ఆ చేతిని నేనెరుగుదును. అతనికోసం అప్పుడే నేనొక బంగారు ఉంగరం కొని తెచ్చాను. ఆ ఉంగరం అతని వేలుకి సరిపోతుందో లేదో చూడాలి.

"నన్ను క్షమించాలి. బహుమతులు తీసుకోవడం నాకు అలవాటు కాదు," అంటూ త్వరగా సుబ్రమణ్యం అక్కణ్ణుంచి వెళ్ళిపోయాడు.

'ఎంత అహంకారం, గర్వం ఈ అబ్బాయికి!' అనుకున్నాను.

"ఇదేదో లంచం అని అనుకుంటున్నావా?" అన్నాను. సుబ్రమణ్యం తన నిర్ణయాన్ని మార్చుకోనందుకు నేను చాలా చింతించాను. నా అభ్యంతరాన్ని దృడంగా నాలుగైదుసార్లు తెలియజేసినతరువాతకూడా ఫలితం లేకపోయింది. అతని జేబులో ఆ ఉంగరం జార్చేద్దాం అనుకున్నాను. కాని సుబ్రమణ్యం తన గుండెలమీద రెండుచేతులూ అడ్డంగా ఉంచడంవలన అందుకుకూడా అవకాశం లేకపోయింది.



"ఒక నిమిషం ఆగు. నువ్వు ఆ రోజున నాకిచ్చిన డబ్బు నేను నీకు బాకీ ఉన్నాను. ఆ డబ్బుకి బదులుగా ఈ ఉంగరం ఇస్తున్నానని అనుకుంటున్నావుకదూ? ఇదికూడా నా కృతజ్ఞతకి ఒక చిన్న సూచన మాత్రమే. రా, వచ్చి ఈ ఉంగరం అందుకో," అని కోరాను.

"అదేం లాభంలేదు, " అంటూ సుబ్రమణ్యం వెళ్ళిపోయాడు.

'ఏమి గర్వం, ఎంత ఉపేక్ష,' అని అనుకున్నాను నేను. కాని నా కోపం వెంటనే మాయమైపోయింది.

నాకు తగిన సమయంలో నా ఇబ్బందినుంచి కాపాడడానికి M.O. ద్వారా డబ్బు పంపించిన నా కుమారుడికి బహుమానంగా ఇవ్వడానికి పనికివస్తుందికదా అని ఆ ఉంగరాన్ని సూట్ కేసులో భద్రపరిచాను. సుబ్రమణ్యం దగ్గర అప్పుగా తీసుకున్న డబ్బు తిరిగి ఇచ్చేసేందుకు కొంత డబ్బు తీసి లెక్కపెట్టి వేరే కవరులో ఉంచాను. నాకు వీడ్కోలు చెప్పడానికి వచ్చిన సుబ్రమణ్యంకి thanks చెప్పాను. టైట టాక్సీ సిద్ధంగా ఉంది.

"సుబ్రమణ్యం, నేను వెళ్ళివస్తానయ్యా! ఆ భగవంతునికే ఎరుక మనం మళ్ళీ కలుసుకుంటామోలేదో." మేం విడిపోతుండగా అవే నా చివరి మాటలు.

ఆ యువకుడు - హోటలు వెయిటరు - తను ఇచ్చినంత డబ్బే అందులో ఉంటుందనుకొని ఆ కవరులోని ఆ నోట్లు మళ్ళీ లెక్కబెట్టుకోలేదు. భక్తిపూర్వకంగా రెండు చేతులూ జోడించి నన్ను మళ్ళీ ఒకసారి రెప్పవేయకుండా చూసాడు. నా అంకిత భావం,

మతంమీద నాకున్న పట్టుదల అతని హృదయంకి ఏమైనా చెప్తోందా?

** ** **

నాలుగేళ్ళ తరువాత అదే గ్రామానికి నేను మళ్ళీ రావడం జరిగింది. మళ్ళీ అదే హోటల్లో దిగాను, మళ్ళీ సుబ్రమణ్యంని చూడగలుగుతానేమో అనే ఆశతో.

సుబ్రమణ్యన్ జాడ ఎక్కడా లేదు. నాకు ఉప ఆహారం తెచ్చిన సర్వర్ని అడిగాను.

"అతనెవరో నాకసలు తెలియదండి," అన్నాడు ఆ సర్వర్. "నేనిక్కడికి వచ్చి నెలపదిహేను రోజులే అయింది. ఈ వృత్తిలో నాలుగేళ్ళపైన ఎవరు అంటిపెట్టుకొని ఉండగలరు, చెప్పండి. అటువంటివారెవరైనా ఉంటే ఆయనకి ఒక గుడి కట్టి పూజించాలి. భగవంతుడికికూడా అటువంటి ఓర్మి ఉంటుందా అంటే అనుమానమే."

నేనొక చిరునవ్వు నవ్వి ఊరుకున్నాను.

యధాలాపంగానే ఆ అబ్బాయి మళ్ళీ గుడిమాట నాకు గుర్తు చేసేసాడు. ఈ హోటల్లో దిగుతున్నప్పుడు సుబ్రమణ్యం మీదే నా మనస్సంతా. మందిరం గుర్తుకి రాలేదు. నిజంగా ఆ విషయమే మరిచిపోయాను. ఆ పరిస్తితికి కారణం ఉంది; మందిరాలూ, అరటి తోటలూ ఎక్కడన్నా తారసిల్లుతాయి కాని సుబ్రమణ్యం లాంటి మనిషి ఎక్కడ ఉంటాడు?



మారుతి మందిరానికి వెళ్ళాను. మందిరం చుట్టూ అరటి చెట్లు అక్కడొకటి, ఇక్కడొకటిగా ఉన్నాయి. ఒక మూల కొత్తగా నీటి పైపు అమర్చబడి ఉంది. కొంతమంది అబ్బాయిలు మందిరం ముఖద్వారాన్ని రంగు రంగుల కాగితాలతో అలంకరిస్తున్నారు.

"ఏమిటి విశేషం?" అని అర్చకున్ని అడిగాను.

"రాబోయే మూడు రోజుల్లో హనుమాన్ విగ్రహాన్ని ఈ మందిరం ఆవరణలో కొలువు తీరుస్తాం. ఆ కార్యక్రమం రేపు రాత్రినుండి ప్రారంభమౌతుంది."

"రాత్రికా? ఈ చుట్టుపట్ల ఎలక్ట్రిక్ కరెంటు ఉందా? గాస్ లైట్లు అమరుస్తారా?" అని అడిగాను, పైకి చూస్తూ.

ఏమాశ్చర్యం! ఒక స్తంభంనుంచి లైటు వేలాడుతోంది!

"ఇదెప్పుడు జరిగింది? నేను నాలుగేళ్ళ క్రితం ఇక్కడికి వచ్చాను. అప్పట్లో కరెంటు లేదు!"

"గత నాలుగేళ్ళనుండి మీవంటి పెద్దల పుణ్యమా అని మాకు కరెంటు వచ్చింది."

మందిరానికి ఇంకా కావలసిన అవసరాలేమైనా ఉన్నాయేమో తెలుసుకుందామనే ఉద్దేశ్యంతో ఒకసారి ప్రదక్షణంలాగ చుట్టూ తిరిగి గమనించాను. ఏదో అక్షరాలతో ఉన్న ఒక నల్లసేనపురాయి ఫలకంమీద నా దృష్టి పడింది. దగ్గరగా వెళ్ళి రాసి ఉన్నదేమిటో చదివాను. వెంటనే అర్చకుని దగ్గర పరుగున వెళ్ళి,"ఏమండీ, ఆ శిలాశాసనంలో ముద్ర వేసిన ఆయన ఎవరు?" అని అడిగాను.

"మీకు అప్పుడే చెప్పానుగా! ఎవరో మీవంటి ఉదార స్వభావులు ఈ మందిరానికి కళ్ళు దానం చేసారు. మరి దీపాలంటే కళ్ళతో సమానం కదా?"

'మీరంటున్నదేమో నాకు తెలుసులే,' అని నాలో నేనే అనుకొని మళ్ళీ అర్చక స్వామిని అడిగాను: "ఆయన ఎంత ఇచ్చారో మీకు తెలుసా?"

"నిజంగానే నాకు తెలియదండయ్యా. ఏభై రూపాయలో లేక అంతకన్న ఎక్కవేమో . . . "

నా పని చూసుకొని హోటల్ కి తిరుగుముఖం పెట్టాను. నేను ఉదయం చూసిన వెయిటర్ కన్న కొంచెం వయస్సులో పెద్దవాడైన మరొక వెయిటరు నన్ను సమీపించాడు.

రాత్రి బాగా ప్రొద్దుపోయేవరకు, హోటల్లో వ్యాపారం మట్టుపడ్డ వరకూ ఆగి అప్పుడే మేనేజర్ని ప్రశ్నించడానికి నేను కాచుకొని ఉండలేకపోయాను. ఈ కొత్తవాడినే సేరుగా సుబ్రమణ్యం గురించి విచారించాను.

"సుబ్రమణ్యం గురించి తెలిసినవారెవరైనా ఇక్కడ ఉన్నారేమో నీకు తెలుసా? రాజు అనే అబ్బాయి గురించి విన్నావా? అతను ఇంకా ఇక్కడ ఉన్నాడా?"

ఆ అబ్బాయి చిరునవ్వు నవ్వి, "నేనే ఆ రాజుని. సుబ్రమణ్యం నా స్నేహితుడు," అన్నాడు.

హైస్కూల్ చదువు పూర్తి చెయ్యాలనే దృఢసంకల్పంతో సుబ్రమణ్యం ఈ హోటలు పని మానేసాడట. అతని ప్రయత్నంలో



సఫలీకృతుడై ఇప్పుడు పట్టంలో టైపిస్టుగా ఉద్యోగం చేస్తున్నాడు అని తెలుసుకున్నాను.

"గత నాలుగేళ్ళుబట్టి నువ్వు ఇక్కడ ఉంటున్నావా?"

తన మానసిక బాధ వెల్లడిచేయగానే రాజు ముఖం నల్లబారిపోయింది. "నేను కూడా ఈ పని మానేసి ఇంకెకడైనా ప్రయత్నించాలనుకున్నాను. కాని నాకు ఆ అదృష్టం లేదు. అందుకే ఇక్కడే చిక్కుకుపోయాను."

"నీ ఆరోగ్యం బాగుండలేదని అతను నాకు చెప్పాడు. అందువలనే నేను నిన్ను గుర్తుంచుకున్నాను. సుబ్రమణ్యం చాలా మంచి అబ్బాయి."

నవ్వుతూ రాజు మళ్ళీ మొదలుపెట్టాడు: "ఓహో, ఇప్పుడు నాకు అర్థమైంది. కోవిల కుంకం ప్రసాదం పంపించినది మీరే అయి ఉండాలి. నా నుదుటికి కుంకం పెడ్తూ సుబ్రమణ్యం మీ గురించి చెప్పాడు. అదే బాగా పని చేసి ఉండొచ్చనేమో. ఆ మర్నాడే జ్వరం తగ్గిపోయింది."

"కాని సుబ్రమణ్యంకి అటువంటి నమ్మకాలు లేవు," అని రాజుని ఆటపట్టించాను.

"అదేమో నాకంత బాగా తెలియదు. కాని ఆ మరుసటి నెలలోనే ఆ మందిరానికీ, ప్రాంతానికి కరెంటు తెప్పించాలని సుబ్రమణ్యం పట్టుబట్టాడు. అటువంటి ఆదర్శ ప్రేరణకి అంత డబ్బు ఎక్కణ్ణుంచి వచ్చిందని అడిగితే సమాధానం చెప్పేవాడు కాదు. సుబ్రమణ్యం ఒక అసామాన్యమైన వ్యక్తి. చాలా అదృష్టవంతుడుకూడాను. తను ఒక టైపిస్టనే చెప్పుకోవచ్చు కాని ఆ పదానికి మంచి గౌరవం కూడా ఉంది

. . . . సరే, కానీండి. ఇప్పుడు మీకేం కావాలో నన్ను తెలుసుకో సుబ్రమణ్యం నివ్వండి; ఓవల్టిన్ తెచ్చేదా?"

రాజు వెళ్ళిపోయాడు. నేను నా ఆలోచనలో తీవ్రంగా నిమగ్నుడై పోయాను.

సుబ్రమణ్యంకి నామీద ఎటువంటి గౌరవం ఉంది? నా సంపద చూసి అతను మారిపోయాడా? హటాత్తుగా దైవభక్తి పరాయణుడై పోయాడా? లేక నా మత విశ్వాసంపట్ల అతనికి అభిలాష కలిగిందా?

నాకు సుబ్రమణ్యం వీడ్కోలు ఇచ్చిన దృశ్యాన్ని చాలా భారమైన హృదయంతో గుర్తుకు తెచ్చుకున్నాను. చాలా భక్తిభావంతో రెండు చేతులూ జోడించి అతను నన్ను నమస్కరించాడు. ఇన్ని రోజుల తరువాత కూడా నా పట్ల అతవి భావంలో మార్పు ఉండకూడదని నేను నిజంగా కోరుకుంటున్నాను. ఇప్పుడు నాకు ఆపాదిస్తున్న గౌరవం స్వీకరించడానికి నా మనస్సు అంగీకరించదు. నిజంగానే నేనందుకు తగను. నేను గతంలో సుబ్రమణ్యంకి చేసిన ధాతృత్వం, అతనిపట్ల నాకున్న అప్యాయత: అవే నిజంగా ఆయన్ని ఆ గౌరవంకి అర్హుడుగా చేసేసాయి.

మీకు తెలుసునో లేదో . . . అత్యవసరంలో సుబ్రమణ్యం నాకిచ్చిన అరవై రూపాయలు తిరిగి అతనికి అందజేస్తున్న సమయంలో, ఉదారంగా అందుతోబాటు మరో అరవై రూపాయలు జతపర్చి అందజేసాను. ఆ డబ్బునే సుబ్రమణ్యం మందిరానికి ఒక మంచి పనికోసం ఉపయోగించాడు. ఆయన ఉద్దేశ్యంపట్ల



నాకెటువంటి అనుమానమూ లేదు. ఆ శిలాశాశనంమీద చెక్కబడినది నా పేరే.

**********